ప్రతికూల వాతావరణం






PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd



మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు






Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 152 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 30 మే 2025


# పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు

●అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు ●యుద్ధం ఆపితు అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు ●గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు ●ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు ●జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**మేడ్చల్,29(పీసీడబ్ల్యూ న్యూస్):** పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు వివరాలు 2లో

# గద్దర్ అవార్డుల ప్రకటన

●ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ
●ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్
●ఉత్తమ నటిగా నివేదా థామస్
●ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్
●అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్



# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

- రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి..సేకరణ
- ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు
- ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు
- అధికారులతో సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి



**ఖమ్మం,మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):**అన్ని సంక్షేమ కార్య క్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నా రు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. వివరాలు 2లో



# నాజోలికి వస్తే బాగుండదు..

- బిఆర్‌ఎస్‌కు కవిత వార్నింగ్

**హైదరాబాద్,మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):**ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు. వివరాలు 2లో

# 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**ఖమ్మం,మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):** జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూము లను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వా లని ము ఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి తెలిపారు. అధికా రులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశిం చారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొ ద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు వివరాలు 2లో



# ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

- మూడ్రోజుల్లో ఇండియాకు రావాల్సిందే
- మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావుకు ఆదేశం

**న్యూఢిల్లీ,మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులోఐపీఎస్ అధికారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంలో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్‌రావు.. ముందస్తు బెయిల్ కోసం సుప్రీంలో పిటిషన్ వేయగా.. గురువారం విచారణ జరిగింది. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు మంజూరు చేసింది. అలాగే ఇండియా వచ్చేందుకు పాస్ పోర్ట్‌ను కూడా సుప్రీం ధర్మాసనం మంజూరు చేసింది. మూడు రోజుల్లో వివరాలు 2లో

# నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

- పదేళ్లలో కెసిఆర్ ముంచితే..పదినెల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్‌ఎస్ విలీనంపైతనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్ధంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి



**హైదరాబాద్,మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):**నీచ రాజకీయా లు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపో యారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబో తోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాల యంలో గురువారం ఆయన వివరాలు 2లో

# అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి



**హైదరాబాద్, 29(పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజేరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజీరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. వివరాలు 2లో

## నాజోలికి వస్తే బాగుండదు..

(మొదటి పేజీ తరువాయి)

లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు."కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పు కుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.

## 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తు న్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాలలో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరిం చారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదే... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగ కుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఎ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.

## అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

(మొదటి పేజీ తరువాయి)

బంగ్లాదేశ్‌కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హోల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ ప్రక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హోల్డింగ్ లోకి పోతాయని వెల్లడించారు.

## ప్రతికూల వాతావరణం

### - ప్రధాని సిక్కిం పర్యటన రద్దు

**న్యూఢిల్లీ,29(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం పర్యటన రద్దయింది. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన సిక్కిం పర్యటన రద్దు అయింది. అయితే సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తన సందేశం వినిపించారు. రూ.750 కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. కాగా గురువారం నుంచి మూడు రోజుల పాటు- ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. 6 బహిరంగ సభలతో పాటు రోడ్ షోలు నిర్వహించనున్నారు. సిక్కిం, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ లో ప్రధాని పర్యటించ నున్నారు. వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయ వంతంపై తన సభల్లో ప్రధాని మోదీ ఫోకస్ చేయనున్నారు. ఈ క్రమంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈరోజు మోదీ సిక్కిం పర్యటన రద్దయింది. తర్వాత ఆయన రాష్ట్రాల పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు

(మొదటి పేజీ తరువాయి)

సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థయిర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫెల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# గద్దర్ అవార్డుల ప్రకటన

- **ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ**
- **ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్**
- **ఉత్తమ నటిగా నివేదా థామస్**
- **ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్**
- **అవార్డుల వివరాలు ప్రకటించిన జయసుధ, దిల్‌రాజ్**

**హైదరాబాద్,మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):** గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ-.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు- అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ- చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియ జేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోష మన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014-23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు.గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా



ఉన్నాయి.ఉత్తమ చిత్రం - కల్కి, ఉత్తమ రెండో చిత్రం - పొట్టేల్, ఉత్తమ మూడో చిత్రం - లక్కీభాస్కర్, ఉత్తమ నటుడు - అల్లు అర్జున్ (పుష్ప-2), ఉత్తమ నటి - నివేదా థామస్ (35 చిన్న కథకాదు), ఉత్తమ డైరెక్టర్ - నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ సహాయ నటుడు - ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటి - శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్), ఉత్తమ హాస్యనటుడు - సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా), ఉత్తమ సంగీత దర్శకుడు - బీమ్స్ (రజాకార్), ఉత్తమ స్టోరీ రైటర్ - శివ పాలడుగు, ఉత్తమ స్క్రీన్ ప్లే - వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్), ఉత్తమ గాయకుడు - సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన), ఉత్తమ గాయని - శ్రేయా ఘోషల్ (పుష్ప-2), ఉత్తమ కొరియోగ్రాఫర్ - గణేష్ ఆచార్య (దేవ), స్పెషల్ జ్యూరీ అవార్డు - దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్), స్పెషల్ జ్యూరీ అవార్డు - అనన్య నాగళ్ల (పొట్టేల్), బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ - యధువంశీ (కమిటీ- కుర్రాళ్లు), 2024 ఉత్తమ బాలల చిత్రం - 35 చిన్న కథకాదు, బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ - హెరిటేజ్-హిస్టరీ విభాగం - రజాకార్, నేషనల్ ఇంటెగ్రిటీ- సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం - కమిటీ- కుర్రాళ్లు

## ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రక టించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వ లేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పార దర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు-గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ- సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమ స్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాప్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా రావాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా విచారణకు పూర్తిగా సహకరించాలని ప్రభాకర్ రావుకు న్యాయస్థానం ఆదేశించింది. మూడు రోజుల్లో ఇండియా వచ్చి దర్యాప్తునకు సహకరిస్తా అని వెంటనే అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికిప్పుడు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం ఆదేశించింది. ఇలాంటి కేసుల్లో ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని సుప్రీంకోర్టు వెల్లడించింది. కాగా.. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ గతంలోనే తెలంగాణ కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇస్తే ఇండియాకు తిరిగి వస్తానని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. ప్రభాకర్ రావుకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో మే 9న హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేశారు ప్రభాకర్ రావు. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్‌కు తిరిగి వస్తానని పిటిషన్‌లో వెల్లడించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు- వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా.. . తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలంటూ అమెరికాలో ప్రభాకర్ రావు పిటిషన్ వేయగా.. అందుకు అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు జూన్ 20 లోపు కోర్టులో హాజరుకావాలని లేదంటే ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామంటూ నాంపల్లి కోర్టు ఇటీ-వల స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు ఇంటి గోడకు పోలీసులు నోటీ-సులు కూడా అంటించారు. ఇలా ప్రకటిస్తే ప్రభాకర్ రావు ఆస్తులను కూడా జప్తు చేసే అధికారం దర్యాప్తు సంస్థకు ఉంటుంది.

# రైతులకు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవల కోసమే సబ్ స్టేషన్ నిర్మాణ పనులు

- నియోజకవర్గంలో సుమారు రూ.35కోట్లతో సబ్ స్టేషన్లు నిర్మాణం
- 10ఏళ్ళు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకోని వారు 18నెలలలోనే హామీలు నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారు
- వచ్చే 3ఏళ్లలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తాం
- సాగరం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి






**హనుమకొండ, మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతులకు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలనే ఉదేశ్యంతో నియోజకవర్గంలో 33/11కేవి, 132/33 కేవి సబ్ స్టేషన్లు డివిజనల్ ఆఫీస్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గురువారం జాఫర్ గడ్ మండలం సాగరం గ్రామంలో రూ. 2కోట్ల 29లక్షల వ్యయతో నిర్మించనున్న 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సబ్ స్టేషన్ నిర్మాణాన్ని నాలుగు నెలలలో పూర్తి చేసి సాగరం గ్రామ ప్రజలకు దసరా కానుకగా సబ్ స్టేషన్ ను అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదు, రైతులకు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి విద్యుత్ శాఖ ద్వారా లో ఓల్టేజ్ సమస్యలు ఉన్న చోట సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. సాగరం సబ్ స్టేషన్ నిర్మాణం నాలుగు నెలల్లో పూర్తి చేసి దసరా కానుకగా ప్రజలకు అందిస్తానని హామీ ఇచ్చారు. సాగరం గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందని అతి త్వరలోనే గర్నేపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ రోడ్డు వరకు బీటి రోడ్డు మంజూరు చేస్తానాని తెలిపారు. అలాగే గ్రామంలో రూ. 30లక్షల అంతర్గత సిసి రోడ్లు మంజూరు చేస్తానని అన్నారు. గ్రామంలో 16ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగేతే నాకు చెప్పండని వారి సంగతి నేనుచూసుకుంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 10ఏళు ్ళ అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకుని వారు, అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు, కుటుంబమే పరమావధిగా వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు సంపాదించిన వారు గురువారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18నెలలోనే ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే 3ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టు కుంటుందని వెల్లడించారు. 5ఏళ్ళు పూర్తి అయ్యాక ప్రజలే నిర్ణయిస్తారని... మీరు ఎందుకు తొందరపడుతు న్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉంచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందిస్తుందని వెల్లడించారు. ఇంత గొప్ప పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య , విద్యుత్ శాఖ SE, DE, ఎమ్మార్వో, ఎంపడివో ఇతర విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం కోసం ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి

**కరీంనగర్,మే29(పీసీడబ్ల్యూ న్యూస్):** కోతిరాంపూర్లో గత కొంత కాలంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ సమీక్ష సమావేశానికి వచ్చిన గౌరవ మంత్రులను కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు లను స్పోర్ట్స్ స్కూల్ హెలిపాడ్ గ్రౌండ్ లో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టేల భూమయ్య, బత్తిని కన్నయ్య, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఆది జలపతి గంట వాసుదేవుని పట్నం తిరుపతి గాండ్ల వ్యాధి కొంకటి హరీష్ మూల వినయ్ గౌడ్, రమా బత్తిని చంద్రయ్య గౌడ్ ఉన్నారు.

## హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బాధ్యతలు స్వీకారణ

- చైర్మన్ గుగులోతు రామస్వామి





**ఖానాపూరం, మే 29, (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురం కు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ గోగులోతు రామస్వామి నాయక్ మరియు పాలకవర్గంఈకార్యక్రమంలో వేములపల్లి ప్రకాష్ రావు మాజీ ఎంపీపీ డైరెక్టర్స్ వేములపల్లి సునీత నీలం సాంబయ్య ఆబోతు అశోక్ బత్తిని భాగ్యమ్మ భాషబోయిన రాజు మేకల కుమారస్వామి బద్దె తిరుపతి గంగాధరి రమేష్ అన్నమనేని రవీందర్ రావు మాజీ ప్రజాప్రతినిధులు రైతులు సంఘ సభ్యులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజనసభ
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, మే 29(పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళా డెయిరీ ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చినప్పటి నుంచి రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లగా, ప్రారంభం నుండి అంచనాకు మించి కలెక్టర్లు కోఆర్డినేట్ చేస్తున్నారని అన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలన్నారు. మహిళలు తమను తాము నిరూపించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని నమ్మకం పెట్టుకున్నామని అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ(ఎన్డిడి) సహకారం ఉంటుందన్నారు. అధికారులు అండగా ఉంటారని, మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలన్నారు. వారం రోజుల్లో కమిటీని ఏర్పాటు కావాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. విజయవంతంగా శిక్షణను పొందాలని అన్నారు. డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉంటుందని, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. డెయిరీనివిజయవంతంగా నిర్వహించేందుకు సమర్ధవంతమైన లీడర్లను ఎన్నుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే రుణాలను డెయిరీ సంబంధిత యూనిట్లకు ఎక్కువగా వినియోగించు కోవాలన్నారు. పాల ఉత్పత్తి రంగానికి అనుబంధంగా ఉన్న రంగాలను కూడా ఎంచుకోవాలన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక విజన్ తో మహిళలు అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాల డెయిరీ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలని అన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు మాట్లాడుతూ ఇటీవల ములుకనూరు పాల డెయిరీ ని సందర్శించామని, అక్కడ డెయిరీ నిర్వహణ, పాల సేకరణ, అభివృద్ధిపథంలో సాగుతున్న డెయిరీ గురించిన ఎన్నో విషయాలు తెలుసుకుని స్ఫూర్తిని పొందామని పేర్కొన్నారు. మహిళల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా విజయపథంలో కొనసాగుతున్న ములుకనూర్ డెయిరీ మాదిరిగానే కొత్తగా ఏర్పడుతున్న పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సమితిని ముందుకు తీసుకెళ్తామని పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు పేర్కొన్నారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు కు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల పండుగకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్దమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, నమిలిగొండ గ్రామ ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా చూడాలని ప్రార్థించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్టు

**హనుమకొండ, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏవోబీలో కీలక నేత కుంజం హిడ్మాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి ఏకే 47తో పాటు పలు పేలుడు పదార్థాలకు సంబంధించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సాగుతున్న ఆపరేషర్ కగార్ లో భారీ సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. తాజాగా.. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఎన్‌కౌంటర్ తర్వాత ఆపరేషన్ కగార్ మరింత దూకుడుగా కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్‌తో పాటు ఏవోబీ ప్రాంతంవైపు కూడా దృష్టిసారించారు. ఒడిశాలో కొన్ని ప్రాంతాల నుంచి భారీగా పేలుడు పదార్థాలును తీసుకువస్తున్నారన్న విశ్వసనీయ వర్గాల సమాచారంతో పక్కా పథకం ప్రకారం హిడ్మాను అదుపులోకి తీసుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఆర్థిక సహాయం అందించిన జనసేన ఇన్చార్జి జరుపుల రాజు నాయక్, మాజీ సర్పంచ్ జగన్ నాయక్



**కేశంపేట్, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కేశంపేట్ మండలం లోని పుట్టవాని గూడా గ్రామనికి చెందిన గ్రామ్ పంచాయతీ సిబ్బంది వాటర్ మ్యాన్ క్యాసరం పాండు యాదవ్ మే నెల 28వ తేదీన మరణించడం జరిగింది. పాండు గ్రామానికి తన వంతు సహాయంగా ఎన్నో సేవలు చేయడం జరిగింది కనుక పుట్టవాని గూడా గ్రామ పెద్దలు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ శ్ జరుపుల రాజు నాయక్ 5000/- రూపాయలు మరియు మాజీ సర్పంచ్ వి. జగన్ నాయక్. 4000/- రూపాయలు వారి కుటుంబానికి అందజేసి సహాయం చేయడం జరిగింది. ఈ ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమంలో వి. శ్రీను నాయక్, శ్రీశైలం, జంగా నారాయణ, పెద్దిని రాజు, పట్నం భాస్కర్, రెడ్యానాయక్, రాంచంద్రి, పెంటయ్య తదితరులు పాల్గొని పాండు ఆత్మకు శాంతి కలగాలని కోరారు.





# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

- సిఎస్ఆర్ నిధులతో మొదలైన డ్రైనేజీ పనులు
- వేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలోని ఇషాబ్లూమ్స్ కాలనీలో 15 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు నీలం మధు, రవి, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, మాజీ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సారధి గ్రాండ్ హోటల్‌ను ప్రారంభించిన ఐలాపూర్ మాణిక్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం శ్రీ సారధి గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ యువనాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మితమైన శ్రీ సారధి గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన హోటల్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు కౌన్సిలర్ ప్రమోద్,దాస్ ప్రభాకర్ రెడ్డి, మహేష్, జ్ఞానేశ్వర్, రాములు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చిన్న పత్రికల టీజేఎఫ్ రజితోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ...

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరికొండ అగస్టిన్...**

**హైదరాబాద్,మే29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 31న జరిగే టీ జె ఎఫ్ రజతోత్సవ సంబురాల సభ నేపథ్యంలో, గన్ పార్క్ వద్ద పోస్టర్ విడుదల గురువారం జరిగింది. కార్యక్రమంలో.. టీ యు డబ్ల్యు జె ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, ఉపాధ్యక్షుడు రమేశ్ హజారి, కోశాధికారి యోగానందం, ఐ జె యూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార నవీన్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమేశ్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరికొండ అగస్టీన్, చిన్న పత్రికల నాయకులు ఉస్మాన్ రషీద్, వాషిం అహ్మద్, నయీమ్, భారీ పటేల్, సయ్యద్ జమీల్ అహ్మద్, సాయి కిరణ్, మల్లికార్జున రావు ఎడిటర్లు పాల్గొన్నారు.



# వీరజవాన్ అజహర్‌కు ఆత్మీయ సత్కారం

- టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్





**కురవి, మే29(పి.సి.డబ్ల్యూ న్యూస్):** భారతసైన్యంలో పనిచేస్తూ ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న వీరజవాన్, మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలకేంద్రానికి చెందిన అజహర్ ను టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కుటుంబసభ్యులు కురవిలోని భాస్కరనిలయంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.దేశరక్షణ కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి విధులు నిర్వహించే సైనికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఆపరేషన్ సింధూర్ వంటి మహోన్నత కార్యక్రమంలో పాల్గొన్న అజహర్ మన మహబూబాబాద్ జిల్లా వాసి కావడం జిల్లా ప్రజలందరికి గర్వకారణమని శ్రీనివాస్ అన్నారు.తమకు ఒక్కగానొక్క కొడుకే అయినా ఏమాత్రం అధైర్యపడకుండా, దేశాన్ని గెలిపించమని దీవించి సరిహద్దులకు పంపించిన అజహర్ తల్లిదండ్రులు నిజంగా అభినందనీయులు, ఆదర్శవంతులని టియుడబ్ల్యూజే ఐజేయు మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ప్రశంసించారు. అజహర్ వంటి వీరజవాన్ లను ఆదర్శంగా తీసుకుని యువత సక్రమమైన మార్గంలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని, జీవితానికి లక్ష్యం ఏర్పాటు చేసుకుని, దానిని సాధించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ..కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్-రమాదేవి దంపతులు తోపాటు జర్నలిస్ట్ నాగుల్ మీరా, సిహెచ్ కన్నాభాస్కర్ లు పాల్గొన్నారు.

# కృషి డిఫెన్స్ కాలనీ, మైత్రి క్రీడా మైదానంలో నిర్మిస్తున్న జిమ్‌ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ మెట్టు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిహెచ్ఎంసి నిధులు నలభై లక్షల రూపాయలతో పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ, మైత్రి క్రీడా మైదానంలో నిర్మిస్తున్న నూతన బహిరంగ జిమ్ ల నిర్మాణ పనులను గురువారం ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యవేక్షించారు.నాణ్యతా లోపాలు లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఓపెన్ జిమ్ లను ప్రజలకు అందుబాటులోకి తేవాలని కార్పొరేటర్ ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జి హెచ్ ఎమ్ సి ఇరవై లక్షల రూపాయలతో డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో అలాగే ఇరవై లక్షల రూపాయలతో మైత్రి క్రీడా మైదానంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా బహిరంగ జిమ్ లను నిర్మించడం జరుగుతుందని అన్నారు.మైత్రి క్రీడా మైదానంలో డివిజన్ పరిధిలోని వేలాది మంది యువకులు, క్రీడాకారులకు ఈ ఉచిత ఓపెన్ జిమ్ లు శారీరక వ్యాయామానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి జిమ్ లను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ మెట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైత్రి క్రికెట్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి,రవీంద్ర గిరి, జి హెచ్ ఎమ్ సి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, స్థానిక ప్రజలు కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు ఉన్నాయంటూ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన మడిపల్లి గ్రామ మహిళలు...

**జమ్మికుంట,మే29(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇందిరమ్మఇండ్ల జాబితాలో ఇష్టానుసారంగా సమీప బంధువులకు జాబితాలో పేరును చేర్చి నిజమైన లబ్ధిదారుల పేర్లు లేకపోవడంతోజమ్మికుంట మండలంలోని మడిపల్లి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జమ్మికుంట ఎంపీడీవో కు అవకతవకాలపై వివరించి తిరిగి జాబితా తయారు చేయాలని ఇందిరమ్మఇండ్లు తయారు చేసే కమిటీ ఇష్టానుసారంగా తయారు చేయించారని వాపోయారు అట్టి అనేక అవకతవ కలు జరిగాయి అంటూ వివరించారు. గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం అనుచరుడి దాష్టీకం...!

- నువ్వెవరే నాకు లెటర్ ఇవ్వడానికి పోవే పో
- నీ లెటర్ నాకు అక్కర్లేదు
- నిన్ను ఎక్కడ నిలబెట్టాలో అక్కడ నిలబెడతా
- రెండురోజుల్లో నీ పని చెప్తా... పోవే.. పో
- ఖైరతాబాద్ జిహెచ్ఎమ్‌సి డిప్యూటీ సిటీ ప్లానర్ పై అనుచిత వ్యాఖ్యలు






**హైదరాబాద్, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళ అని కూడా చూడకుండా జీహెచ్ఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్‌ను దూషించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచరుడు సుదీప్ పటేల్‌జీహెచ్ఎంసీ బేగంపేట సర్కిల్ కార్యాలయంలోని డిప్యూటీ కమిషనర్ చాంబర్లో ఆయన కళ్లఎదుటే వీరంగం సృష్టించిన సుదీప్ పటేల్ .ఈ నెల 21న జరిగి,ఆలస్యంగా బయటికి వచ్చిన ఘటనహైదరాబాద్ ప్రకాశ్ నగర్లోని వెల్కిన్ పార్క్ అపార్ట్మెంట్స్ ఎదురుగా ఉన్న ఆక్రమణలపై జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు అందడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మే 17న ఆ ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమైన డీసీపీ సుస్మిత.కానీ, కోర్టు స్టే ఆదేశాలు ఉన్నాయని తెలిసి కూల్చివేతలను విరమించుకున్న క్రమంలో 21న బేగంపేట సర్కిల్ కార్యాలయానికి వచ్చిన సుదీప్ పటేల్‌కూల్చివేతలు చేపట్టకపోవడంపై డిప్యూటీ కమిషనర్‌ను నిలదీయగా. ఈ విషయమై సుస్మిత వివరణతో కూడిన లేఖను డీసీకి ఇచ్చేలోపు రెచ్చిపోయిన సుదీప్ పటేల్.డిప్యూటీ కమిషనర్ ఎదుటే ఆమెపై తీవ్రంగా దుర్భాషలాడడంతో ఆస్పత్రిపాలైన సుస్మిత. తనను దూషించిన సుదీప్ పటేల్ పై చర్యలు తీసుకునేలా పోలీసులకు లేఖ రాయాలని డిప్యూటీ కమిషనర్‌కు లేఖ రాసిన సుస్మితఈ మేరకు నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్‌కు లేఖ రాసిన ఆయన సుదీప్ పటేల్ పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈనెల 23న బాధితురాలు సుస్మిత నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసిన వెస్ట్ మారేడపల్లి పోలీసులు.ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుస్మిత.

# మాట తప్పని నైజం మడమ తిప్పని పాదం మా హరిశన్న

- హరీష్ రావుపై రాసిన పాటల సీడీ ఆవిష్కరణ: చింతా ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణంలో మాజీ మంత్రి హరీష్ రావు పై రాసిన పాటల సీడీ ఆవిష్కరణ. వచ్చే నేల 03 తేదీన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా కోహీర్ PACS చైర్మన్ స్రవంతీ అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన పాటల సీడీని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. చింత ప్రభాకర్ మాట్లాడుతూ మాట తప్పని నైజం మడమ తిప్పని వ్యక్తిత్వం మన హరీష్ రావు కె సొంతం ఏ శాఖ ఇచ్చిన సమర్థవంతంగా తనదైన ముద్ర వేయగలిగే చాణక్యులు.హరీష్ రావుకి కాళేశ్వరం ప్రాజెక్టు పనులు అప్పజెప్పితే శక్తి వంచన లేకుండా అప్పటి గవర్నర్ చేత కాళేశ్వర్ రావు అనే పేరు సంపాదించిన ఘనత హరీష్ రావు కె దక్కుతుంది.నాయకులకు గాని, ప్రజలకు గాని ఎలాంటి సమస్య ఉన్న నేను ఉన్న అంటూ భరోసా కల్పించి గుండెకు హత్తుకునే నాయకుడు హరీష్ రావు అని కొనియాడారు.ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ హరీష్ రావు,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజా గుండెలో నిలిచే నాయకుడు హరీష్ రావు. పిలిస్తే పలికే నాయకుడు హరీష్ రావు. హరీష్ రావు అంటే కొండంత అండ.. హరీష్ రావు పాటల సీడీ ఆవిష్కరణ లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తాం అని అన్నారు పాటల సీడీ ఆవిష్కరణకు కృషి చేసిన స్రవంతి అరవింద్ రెడ్డికి అభినందలు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ TNGOS అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, DCCB వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, శివరాజ్ పాటిల్ , చింత గోపాల్, మందుల వరలక్ష్మి, ఆర్ వెంకటేశ్వర్లు, నర్సింలు,మాజీ కౌన్సిలర్లు,జహీరాబాద్ నియోజకవర్గ వివిధ మండల పార్టీ అధ్యక్షులు నారాయణ ,వెంకటేశం,సంజీవ రెడ్డి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.





# టిపీటీఎఫ్ సంఘం ఆవిర్భావ దినోత్సవం

**• ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి • ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్తరకం పాఠశాలలను నెలకొల్పి అప్పటికే ఉన్న పాఠశాలలను బలి పెడుతున్నారు • విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని నోటిమాటలు చెప్పడం తప్ప ఆచరణ ఉండడం లేదు • టిపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ • కురవి మండల అధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్**



**కురవి, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని నోటిమాటలు చెప్పడం తప్ప ఆచరణ ఉండడం లేదని, ఇస్తున్న హామీల అమలుకు అవసరమైన నిధులను కేటాయించడంలో మాత్రం వెనకడుగు వేస్తుంది. అని టిపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అన్నారు. టిపీటీఎఫ్ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కురవి మండల విద్యా వనరుల కేంద్ర కార్యాలయం వద్ద టీపీటీఎఫ్ జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం కురవి మండల అధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్ , సీరోల్ మండల ప్రధానకార్యదర్శి సజ్జనపు విద్యాసాగర్ లు మాట్లాడుతూ విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించి అందులో సగం మాత్రమే ఇస్తున్నారని మాటలకు, చేతలకు పొంతన ఉండడం లేదని అన్నారు. ప్రభుత్వం మారినప్పుడల్లా కొత్తరకం పాఠశాలలను నెలకొల్పి అప్పటికే ఉన్న పాఠశాలలను బలి పెడుతున్నారని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కూల్స్ కు పిల్లలను ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. గ్రామాల్లో ఉన్న బడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా పట్టణ ప్రాంతాల్లో ఆకాశహర్మ్యాలు నిర్మిస్తే అందరికీ విద్య అనే ప్రాథమిక విద్యా హక్కుకు తూట్లు పొడిచినట్లేననిఅన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను పరిష్కరించి టీచర్ల ఏకాగ్రత, శ్రద్ధ పిల్లల మీద మాత్రమే పెట్టె ప్రశాంత వాతావరణం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. సమస్యల కోసం అడిగితే ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేయడం సరికాదని అన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు, ప్రజానీకానికి ప్రజాస్వామ్యాన్ని ఏడో గ్యారెంటీగా తానే ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి మర్చిపోయి మాట్లాడడం సరికాదన్నారు. బడిబాట ను మొక్కుబడిగా కాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వ బడులు అంటే టీచర్లవి, పేద ప్రజలవి అని వాటిని కాపాడుకునే బాధ్యత వారిది మాత్రమే అన్నట్లు ప్రభుత్వం భావించడం భావ్యం కాదని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 5 డీఏ లు పెండింగ్ లో ఉన్నాయని.. వాటిని వెంటనే విడుదల చేయాలని అన్నారు.. ఇంకా ఈ కార్యక్రమంలో ఓదెల శివకుమార్, అక్కినపల్లి బాబూరావు, ధైద వెంకటేశ్వర్లు, వెంపటి విజయ్ రాజ్, సింగం మనోహర్, రహీముద్దీన్, ప్రొద్దుటూరి రమేష్,, చెన్నూరి శ్రీనివాస్, బందెల బాలరాజు, అస్లా మ్ పాషా, వీరెందర్, వినోద్ కుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం

**• అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

**• పథకాల కోసం దళారులను ఆశ్రయించవద్దు**

**• జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం**

**• సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలుపై ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. **ఇందిరమ్మ ఇళ్లు అమలు విధానం.** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ సొంతింటి కలలు సాకారం చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా మూడు వేల ఐదు వందల ఇల్లు మంజూరు కాగా, మొదటి విడతలో ఒక వెయ్యి ముప్పై రెండు మంది లబ్ధిదారులకు నిధుల మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి నియోజకవర్గంగా లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. శుక్రవారం పటాన్చెరు మండలం చిన్నకంజర్ల గ్రామంలో ఇళ్ళ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయంతో లబ్ధిదారులందరూ ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. **రాజీవ్ యువ వికాసం పథకం అమలు తీరు.** నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నియోజకవర్గంలో అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులైన లబ్ధిదారులందరికీ యాభై వేల నుండి నాలుగు లక్షల రూపాయల రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండున యాభై వేల, లక్ష రూపాయల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులందరికీ మంజూరు పత్రాలు అందజేయబోతున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వివిధ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.





# వికాస తరంగిణి హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాసన గుళికల వితరణ



**హుజురాబాద్,మే29(పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ రామానుజ స్వామి వారి దివ్య ఆశీస్సులతో మన హుజరాబాద్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో పుష్యమి నక్షత్ర రోజున అనగా శనివారం మే 31 వ తేదీన ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు స్వర్ణ అమృత ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించడానికి హుజురాబాద్ వికాస తరంగిణి నిర్ణయించినది. ఇట్టి స్వర్ణామృత ప్రాసన గుళికలు ఆరు నెలల పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లలకు ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆయుర్వేదిక గుళికలతో పిల్లల మానసిక సామర్థ్యాలు, జీర్ణ శక్తి నీ మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, చర్మానికి నిగారింపును ఇస్తుంది, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. మేధాశక్తిని పెంచుతుంది. శరీర క్రియలను వేగవంతం చేస్తుంది. మాటలు ఆలస్యంగా వస్తున్న పిల్లలకు సహాయపడుతుంది, గ్రహదోషాలను దూరం చేస్తుంది, అతి ప్రవృత్తి గల పిల్లలను నియంత్రిస్తుంది. ఆటిజం ను ఎదుర్కొనే శక్తిని ఇస్తుంది ఇట్టి గుళికలు కుల మత భేదాలతో సంబంధం లేకుండా ప్రతినెల మన హుజురాబాద్ లోని శ్రీ సీత రామచంద్ర స్వామి వారి ఆలయంలో పుష్యమి నక్షత్రం రోజున ఉదయము 7 గంటల నుండి 10 గంటల మధ్యన ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి గుళికలను వేసుకోవడానికి అరగంట ముందు మరియు అరగంట తర్వాత ఏమి తినకుండా ఉండవలెను కావున హుజరాబాద్ పట్టణ ప్రజలు పిల్లలు ఆరు నెలల నుండి,16 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి ఇట్టి మహత్తర కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై ముందుకు రావాలని కోరుకుంటున్నాం. పుష్యమి నక్షత్రం నాడు చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు తద్వారా అన్ని మూలికల యొక్క ఔషధ విలువల శక్తి పెరుగుతాయి ఇది ఔషధ శక్తిని పెంచుతుంది మరియు రోగనిరోధక శక్తిని మరియు పిల్లల జ్ఞాపకశక్తిని మెరుగుపరుచును. అందువల్ల ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఈ యొక్క ఔషధాన్ని అన్ని వికాస తరంగిణి కేంద్రాల్లో మరియు ఉమ్మడి వరంగల్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారి సౌజన్యం తో హుజురాబాద్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరా చార్యులు వికాస తరంగిణి హుజురాబాద్ శాఖ సభ్యులు యతిపతి అరుణ్ కుమార్, డా. దివిటీ అంజనీ దేవి, చిదురాల శ్రీనివాస్, చెరుకుపల్లి శ్రీవాణి, యతిపతి నిరంజన్ కుమార్, అక్కినపల్లి శ్రవణ్, దాసి కుమారస్వామి, చల్లూరి శ్రీధర్ పాల్గొన్నారు.

## మా అందోల్ నియోజకవర్గంను ఆదుకునే నాధుడెవరు.....?

**- యాభైయేండ్ల రాజకీయం నిర్వీరామంగా జెరిగింది.**

**- తాతలు తండ్రులు అందరూ రాజకీయం చేశారు**

**- ఉపముఖ్యమంత్రి వరకు వెళ్లారు సంతోషం.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇక్కడి ప్రజలు వలసలు ఎందుకు పోయినారు అని అడగలేదు ...!ఇక్కడి ప్రజలు హత్మహత్యలు ఎందుకు చేసుకున్నారు అడగలేదు...!ఇక్కడి ప్రజల ఆకలి సావులు ఎందుకున్నాయ్ అని ఆలోచన చేయలేదు...!విద్య, వైద్యంలో మిగతా జిల్లాల కంటే ఎందుకు వెనకబడ్డరు...!పక్కనే సింగూర్ ప్రాజెక్ట్ ఉన్న తాగునిరు, సాగునిరు ఎందుకు రాలేదు...! కరెంట్ ఎందుకు రాలేదు....! నాయకులు ప్రజలకు సేవ చేస్తే, వారి ఆస్తులు ఎందుకు పెరిగినయ్....!గడిచిన ఇన్ని సంవత్సరాలనుండి ఒకే నాయకుడు ఎందుకున్నాడు...! వాళ్ల వారసత్వంకు ఇంకా ఎన్ని సంవత్సరాలు జెండాలు మోస్తారు...!అని నియోజక వర్గ ప్రజల ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులకు ఉందా లేదా అని సామాజిక మాధ్యమాల సైనికుడు, క్రాంతి సేన యోధుడు అలిగే ప్రశాంత్ ప్రజల తరుపునుండి ప్రశ్నిస్తున్నాడు. దీనికి బదులివ్వాల్సిన బాధ్యత స్థానిక నాయకుల ఉంది.

## మంత్రి పొంగులేటికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ అంశాలపై ఎమ్మెల్యేలు, అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశానికి విచ్చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వర్ధన్నపేట క్యాంప్ కార్యాలయం నందు, గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శాలువాతో కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చదరంగం క్రీడాకారులకు ప్రత్యేక శుభవార్త

**- జూన్ 04న షాద్ నగర్ టౌన్ లెవెల్ చెస్ పోటీలు**



**షాద్ నగర్,మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గలో షాద్ నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ జూన్ 04వ తేదీన షాద్ నగర్ పట్టణంలో చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాకులు ఆర్బిటర్ వానరసి జగన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కనగల పతాంజలి యోగా సెంటర్ ఆవరణంలో షాద్ నగర టౌన్ లెవెల్ రెండవ చదరంగం పోటీలు నిర్వహించను న్నారు. ఈ చదరంగం పోటీలలో 7, 9, 11, 13, 15, 17 సంవత్సరాల వయసుగల బాలబాలికలు అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. చదరంగ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు పేర్లను నమోదు, ఇతర వివరాలకు 9346843126, 9666723582 నెంబర్లు సంప్రదించాలని కోరారు.



## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**రాయికల్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** రాయకల్ పట్టణంలోని ప్రగతి స్కూల్ సమీపంలో గల ప్రాంతానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు,వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 100కెవిఎ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తుమ్మల తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ టి.సింధూర్ శర్మ,సబ్ ఇంజినీర్లు సంతోష్,రాజు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోర హనుమాండ్లు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్ జిల్లాకి కొత్త డిఆర్‌డిఓ భాధ్యతలు




**భూపాలపల్లి, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):**సిద్దిపేటలో అదనపు డిఆర్డిఓ గా పని చేస్తున్న బాలకృష్ణ, భూపాలపల్లి డిఆర్డిఓగా నియమితులయ్యారు. ఇక్కడ డిఆర్డిఓ గా పనిచేస్తున్న నరేష్ జగిత్యాల జడ్పి డిప్యూటీ, సీఈఓ గా బదిలీ అయ్యారు. నూతన డిఆర్డిఓ గా నియమితులైన బాలకృష్ణ బుధవారం, పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాన్ని అందచేశారు.

## వదువరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి



**సిరోంచ, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):**మహారాష్ట్ర సిరాంచలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మహదేవ్ పూర్ మాజీ సర్పంచ్, భీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీపతి బాపు కుమారుడు సుజిత్ వీణ వివాహ వేడుకల్లో నూతన వధూవరులను పాల్గొని ఆశీర్వదించిన మాజీ భూపాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు జక్కు శ్రీహర్షిణి రాకేష్ దంపతులు.

## ఈ శ్రమ్ పోర్టల్‌లో కార్మికుల నమోదు ప్రక్రియ

**మంథని:మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని పరిధిలో పనిచేసే కొరియర్,హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ,ఏసీ టెక్నీషియన్లు,గ్రాఫిక్ డిజైనర్స్, వీడియో ఎడిటర్స్ వృత్తిరీత్యా విధి నిర్వహణలో తదితర విధులు నిర్వహించే కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని మంథని సహాయ కార్మిక శాఖ అధికారి డీ.రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ అమోజన్, ఫ్లిప్ కార్ట్, జోమాటో,స్విగ్గీ వంటి సంస్థలలో పనిచేసే వారిని గిగ్ కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుందన్నారు. కార్మికులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ లైన్ నెంబర్ 14434 కు పోన్ చేసి పరిష్కరించుకోవాలని వారు తెలిపారు..



## పలు అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్






**హనుమకొండ, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ,ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, ఎంపీ కడియం కావ్య, బలరాం నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, హనుమండ్ల యశస్విని రెడ్డి, భూక్యా మురళి నాయక్ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో రైతుల నుంచి మిల్లర్ దోపిడినీ అరికట్టాలి అని అలాగే రైతుల ధరణి పోర్టల్ వల్ల రైతులకు కలిగిన ఇబ్బందులను సవరణ చేసి రైతులకు న్యాయం చేయాలని అలాగే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కలుగుతున్న ఇబ్బందులను మంత్రి కి ఎమ్మెల్యే నాగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలపై కుట్ర చేస్తే సహించం

**● టీజీపీఏ ఉద్యమంలో ముందుంటా...: ఎమ్మెల్సీ కవిత**



**మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గురుకులాలపై కుట్ర చేస్తే ప్రభుత్వాన్ని ఎండగడతామని, టీజీపీఏ చేపట్టబోయే ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోరాడుతానని ఎమ్మెల్సీ కవిత అన్నారు .తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరు యాదయ్య, మాజీ రాష్ట్ర అధ్యక్షులు జాన్ కుమార్, కోశాధికారి ప్రహ్లాద్ గురువారం ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. 2016లో ఏర్పాటైన టీజీపీఏ ఆవశ్యకతను వివరిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ ,జనరల్ గురుకులాల విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ప్రభుత్వం కుట్ర పన్నుతోందని పేర్కొన్నారు . గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిని విద్యార్థుల చేత వెట్టి చాకిరి చేపిస్తుందని వివరించారు.గురుకులాల భద్రత తల్లిదండ్రుల బాధ్యత అనే నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని చెప్పారు. పెద్ద సంఖ్యలో ఇప్పటికే గురుకులాలు మూతపడ్డాయని , సిఓఈ లను కూడా ఎత్తివేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని వివరించడంతో దీనిపై స్పందించిన కవిత మాట్లాడుతూ టీజీపీఏ చేపట్టబోయే ఉద్యమానికి అండదండగా ఉంటానని, ముందు వరుసలో ఉండి పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కూరు యాదయ్య, వ్యవస్థాపక కోశాధికారి జాన్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలి

**● సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి**




**హనుమకొండ, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి అన్నారు.గురువారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెల కేంద్రం వద్ద గుడిసె వాసుల సమావేశం సిపిఐ హనుమకొండ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి హాజరై మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని సదానందం, నాయకులు పోనుగోటి రాంగోపాల్ చారీ, కట్కూరి కృష్ణ, హరిక్రిష్ణ, మాలోత్ మంగ, నరేందర్, గుంటి రజిత, రానా, దామోదర్ గుడిసె వాసులు పాల్గొన్నారు.



## ఆవులను వధించకండి.. చట్టాలను గౌరవించండి..!

**● వారసంతలో వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచాలి ● మజ్లీస్ తహాఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**



**కరీంనగర్ టౌన్, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం బక్రీద్ సందర్భంగా ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధాన్ని ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మజ్లిస్ తహాఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా, ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహానీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వారసంతల్లో వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో సర్టిఫికెట్ల కోసం ఉంచాలని ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు.

## 63 డివిజన్‌లో ఘనంగా ఇస్లామిక్ విద్యాభ్యాసం సమ్మర్ స్పెషల్ క్యాంప్









**హనుమకొండ, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** 63వ డివిజన్‌లో జామ మస్జిద్ ఆధ్వర్యంలో ఇస్లామిక్ విద్యాభ్యాసం సమ్మర్ స్పెషల్ క్యాంప్ నిర్వహించడంలో భాగంగా.., గురువారం విద్యాభ్యాసం నేర్చుకునే పిల్లలకు అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించిన జామా మజీద్ పెద్దలు షహీద్ ముస్తాక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాజీపేట దర్గా పీఠాధిపతి సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ, హనుమకొండ జిల్లా మైనార్టీ విభాగమ అధ్యక్షుడు అజీజ్ మిశ్రాతో పాటు టి-పిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి, హన్మకొండ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ (బబ్లు), 63 డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బిలాల్ కొరేషి, సయ్యద్ ఆసిఫ్, టిఆర్ఎస్ నాయకులు మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్



**గద్వాల్, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** పొటర్ జల ప్రాజెక్ట్ కెనాల్ ఇన్‌ఫ్లో పెరుగుట వలన లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.అధిక వర్షాల కారణంగా, ధరూర్ మండలం పరివాహక ప్రాంతాల్లో ఎగువ ఆనకట్టల నుండి నీటి విడుదల పెరుగుతూ ఉంది. దీని వల్ల పొటర్ జల ప్రాజెక్ట్ ఆనకట్టలోకి ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగే అవకాశముంది. ఈ సాయంత్రం స్పిల్‌వే గేట్లు తెరవను న్నట్లు అధికారులు తెలిపారు.ప్రస్తుతం 40,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నప్పటికీ, రేపటి వరకు ఇది సుమారు 1,00,000 క్యూసెక్కులకి పెరుగవచ్చు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, భద్రత కోసం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు మరియు నదీగర్భ ప్రాంతాల్లో నివసించే ప్రజలను, నీటి మట్టం పెరుగుట వల్ల వచ్చే ప్రమాదాల నుంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వరద ప్రభావిత మండలాల్లోకి ప్రవేశించరాదు, ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు హెచ్చరించారు

# నకిలీ విత్తనాలు, ఎరువుల అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలి

- దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**హనుమకొండ, మే 29(పిసిడబ్ల్యూ న్యూస్):** నకిలీ విత్తనాలు, ఎరువులు అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఎస్పీలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలసి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి సంబంధించిన అంశాలపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అధికారులు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో అరికట్టేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులను ఉక్కుపాదంతో అరికట్టాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా విక్రయించకుండా నకిలీ ఎరువులు, విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ ను నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిలో ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్రంలో అంచనాలకు మించి 160 శాతం ధాన్యం అధికంగా వచ్చిందన్నారు. దేశ వ్యాప్తంగా ధాన్యం సేకరణలో (ఖరీఫ్, రబీ రెండు సీజన్లో) తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం లో ఉందన్నారు. ధాన్యం అంశానికి సంబంధించిన తలెత్తుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముందస్తు గానే వర్షాలు పడుతుండడంతో ధాన్యం తడిసిందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 85% ధాన్యము కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రజా ప్రతినిధులు, అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. నిర్ణీత గడువుని నిర్ణయించి దాని ప్రకారం ఇల్లు నిర్మాణం పూర్తి కావాలన్నారు. జూన్ 6వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను సంబంధిత ఎమ్మెల్యేలకు కలెక్టర్లు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారులకు ఏజ్ లిమిట్ లేదని పేర్కొన్నారు. అత్యంత నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరంలో ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులు ఎవరైన ఉన్నట్లయితే వచ్చే ఏడాది వారు కట్టుకునే విధంగా కలెక్టర్లు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం సాయంత్రం నాటికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాకు సంబంధించి తాను సంతకం చేసిన ఫైళ్లను వెంటనే ఆయా జిల్లాల కలెక్టర్లు మంజూరు పత్రాలను సంబంధిత ఎమ్మెల్యే లను అందజేయాల న్నారు. పేదోడి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు వెళుతుందన్నారు. గత పదేళ్లుగా ఇండ్లు లేక పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కలెక్టర్లు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందిస్తుందని, రవాణా ఖర్చులు మాత్రం లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాల కలెక్టర్లు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారుల పేర్లతో కూడిన బఫర్ జాబితాను రూపొందించాలన్నారు. ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు ఆదేశించారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. సాదా బైనామా విషయం కోర్టు లో ఉందని, కోర్టు సెలవులు పూర్తికాగానే ఈ విషయమై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ పూర్తయిందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి జూన్ 2వ తేదీన గ్రామ పాలన అధికారులను నియమించబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలన్నారు. రైతులు, భూములు ఉన్న వారిని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రైతులను ఇబ్బందులను పెడితే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. . ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని పేర్కొన్నారు. జూన్ మూడవ తేదీ నుండి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించాల న్నారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉదయం జిల్లా కేంద్రంలో కార్యక్రమం నిర్వహించాలని, అదే రోజు మధ్యాహ్నం నియోజకవర్గ కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయాలన్నారు. రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు ఎరువులు నియంత్రణకు ఏర్పాటుచేసిన కమిటీలో అధికారులతో పాటు రైతులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ కు విత్తనాలు ఎరువులు తరలకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ క్రియాశీలకంగా పనిచేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మెలకువలపై అవగాహన కల్పించాలన్నారు. అటవీ, రెవెన్యూ, ఎండోమెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. రబీ సీజన్ లో జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 187 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఒక లక్ష 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 11 వేల ఇందిరమ్మ ఇండ్లు వరంగల్ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 6853 ఇండ్లు మంజూరు చేసినట్లు, వాటికి ప్రొసీడింగ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 612 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో ఎంపికైన వర్ధన్నపేట మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో 157 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. దాదాపుగా 40% ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల నుండి కూడా జిల్లాకు ధాన్యం వచ్చిందన్నారు. ఇంకా దాదాపు పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ఎక్కువ శాతం వరి, పత్తి సాగు చేయనున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు ఇబ్బందులు లేకుండా సరిపోను ఉన్నాయన్నారు. విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను సందర్శించి వాటి నిల్వలను పరిశీలించినట్లు తెలిపారు. 9070 ఇందిరమ్మ ఇండ్లు హనుమకొండ జిల్లాకు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. 4310 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అర్బన్ ప్రాంతంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 933 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా భూభారతి కింద జిల్లాలో నడికూడ మండలం ఎంపికైందని, ఆ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి విచారణ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ములుగు, మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు ఆయా జిల్లాల్లో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, వర్షాకాల ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతికి సంబంధించిన వివరాలను సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. నకిలి విత్తనాలు ఎరువుల నియంత్రణపై డీఎస్పీ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఉండాలన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని పేర్కొన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు. ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ట్రక్ షీట్ లు కొనుగోలు కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. ట్రక్ షీట్లు ఇప్పటికైనా అందించాలన్నారు. తొమ్మిది రైస్ మిల్లులలో అవకతవకలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అవకతవకలకు పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు చేపట్టాలన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ.. ట్రక్ షీట్ సమస్య తన నియోజకవర్గంలోను ఉందని, రసీదులు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి లబ్ధిదారుల పేర్ల జాబితాను కలెక్టర్ కు అందజేసినట్లు పేర్కొన్నారు. తన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో దశాబ్దాలుగా నివాసాలు ఉంటున్న పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు లేవని, వారికి అర్హతలను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లను అందజేయాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు సూచించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక రవాణా అందించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సాదా బైనామా అంశం పై త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఎంతోమంది సాదా బైనామా ద్వారా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు రిజ్వాన్ భాషా షేక్, టీఎస్ దివాకర, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, ఎస్పీలు, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉనికి కోల్పోతున్న కమ్యూనిస్టులు

- బలమైన ప్రజా ఉద్యమాల నిర్వహణలో విఫలం
- కలసి నడవాలన్న ఆలోచనలకు దూరం



**న్యూఢిల్లీ,మే29:** దేశంలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్వహించిన లెఫ్ట్ పార్టీలు ఇప్పుడు చతికల పడ్డాయి. వాటికి ఎజెండా అన్నది లేకుండా పోయింది. బర్దన్, సీతరాం ఏచూరి వంటి మహానేతలు అంతరించడంతో వారి స్థాయినేతలు కానరావడం లేదు. కమ్యూనిస్టులు అనే పదం కాలం చెల్లిందన్న రీతిలో రాజకీయాలు సాగుతున్నాయి. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడుతుంటుంది. కానీ సిపిఐకి బలం లేకుండా పోయింది. ఇటీవల ఉన్న జాతీయ పార్టీ ముద్రను కూడా కోల్పోయింది. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్య పోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికా రాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్‌కు అవకాశాలు లేవనే చెప్పాలి. ఈ క్రమంలో తమ ఆలోచనలకు దగ్గరగా ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలి. వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా లెఫ్ట్ పార్టీలు ముందుకు రావాలి. ఈ క్రమంలో లెఫ్ట్ పార్టీలు నిర్మాణాత్మక రాజకీయాలకు పూనుకుంటే తప్ప ప్రజలు నమ్మరు. ఇప్పటి నుంచే ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే ఫలితం ఉండొచ్చు. ఇకపోతే వారు తమ ఉనికిని మరచి రాజకీయాలు చేయడం వల్లనే ప్రజలకు దూరమవుతూ వచ్చారు. ప్రజలను కలుపుకుని పోరాడాలన్న ఆకాంక్ష కమ్యూనిస్టు కార్యకర్తల్లోఉన్నా నేతలు ముందరి కాళ్లకు బంధం వేస్తున్నారు. ఇతర పార్టీలతో పొత్తులకు వెంపర్లాడుతున్న లెఫ్ట్ నేతలు సంస్థాగతంగా బలహీనం అవుతున్నాయి. గతంలో కమ్యూనిస్టులకు ఉన్న ప్రజాదరణ కాలక్రమేణా కనుమరుగవు తోంది. మారుతున్న కాలానుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోక పోవడం లేదు. వీరు ఎంతసేపూ మరో పార్టీకి తోకపార్టీగా మారడం మినహా గట్టిగా చేస్తున్న ప్రయత్నాలు చేయడం మానేశారు. ఆయా రాష్ట్రాల్లో పూర్తిగా అదృశ్యం అయిన లెఫ్ట్ పార్టీలు.. ఇతర పార్టీల తోక పట్టుకుని నడిచే ప్రయత్నం చేస్తున్నారు. అయినా ఆ పార్టీల్లో ఆత్మవిమర్శ అన్నది మచ్చుకైనా కానరావడం లేదు. పోరాటాల్లో ఆరితేరిన లెఫ్ట్ పార్టీలు ఎందుకనో ప్రజల్లో స్థానం సంపాదించు కోలేక పోతున్నారు. లెఫ్ట్ బలహీనం కారణంగా ఇతర రాజకీయ పార్టీలు తమ స్థానాలను పదిలం చేసుకోవడంతో పాటు బలపడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు లెఫ్ట్ పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి కనీసం కూటమిగా అయినా ముందుకు సాగాలి. కానీ కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా కూటమి అవకాశాలను వారే దెబ్బతీస్తున్నారు. విలీనం కావాలన్న ఆశ ఎలాగూ నెరవేర నప్పుడు కనీసం కూటమిగా ముందుకు సాగాలన్న గట్టి నిర్ణయం తీసు కోవడం లేదు. ప్రస్తుతం దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొం టోంద నీ.. ఈ దశలో వామపక్షాల ఐక్యత అత్యవసరమని పలు వామపక్ష పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత, మహిళ లు, రైతులు, బ్యాంకు ఉద్యోగులు, మేధావులు వేర్వేరు రూపాల్లో నిరసన గళం వినిపిస్తున్నారు. ఇది మరింత విస్తృతమవ్వాల్సి ఉంది. ఇందుకు కమ్యూనిస్టులు నిస్వార్థంగా అడుగులు వేయడం లేదు. అందుకే భాజపా వ్యతిరేకగళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. వామపక్ష కూటమి విదేశాల్లో విజయాలపై చర్చిస్తున్నా దేశంలో మాత్రం అందుకు అనుగుణంగా అడుగులు పడడం లేదు.




# హరిహర వీరమల్లు కోసం పవన్ తపన

**• ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్**

అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు.పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్ర బృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.

## గద్దర్ అవార్డులతో చిత్ర సంస్థల అభినందనలు

**- అవార్డులు దక్కినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నిర్మాణసంస్థలు కృతజ్ఞతలు తెలిపాయి. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇందులో పలు సినిమాలు అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా నిర్మాణసంస్థలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్ట్‌లు పెట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి దర్శక, నిర్మాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ అవార్డుల్లో లక్కీ భాస్కర్ సినిమా హవా చూపింది. ఏకంగా నాలుగు అవార్డులను (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటర్) సొంతం చేసుకుంది. ఇది టీమ్‌కు ఎంతో గర్వకారణమని నిర్మాణసంస్థ పేర్కొంది. ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' అవార్డును సొంతం చేసుకుంది. దీనిపై నిర్మాణసంస్థ వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. చిత్ర బృందాన్ని ప్రోత్సహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఉత్తమ పరిచయ దర్శకుడిగా 'కమిటీ- కుర్రాళ్లు'కు గాను యధువంశీ అవార్డును సొంతం చేసుకున్నారు. వంశీకి అవార్డు ఇచ్చినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్ చెబుతూ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్ పోస్ట్ పెట్టింది. 'కమిటీ- కుర్రాళ్లు టీమ్‌కు ఇదో ఒక మైలురాయి. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా కృతజ్ఞతలు. మా శ్రమను గుర్తించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు. ఈ గుర్తింపు మా గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంది. ఇక 'ఆయ్' సినిమా ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచింది. దీంతో చిత్రబృందం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొంది.




# మహేశ్ ఖలేజా నేడు రీ రిలీజ్

**• నష్టాలను పూడ్చుకుంటామన్న నిర్మాత కళ్యాణ్**

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఖలేజా రీ రిలీజ్ చేస్తున్న నేపథ్యంలో ఇటీవల మూవీ నిర్మాతల్లో ఒకరైన సీ కల్యాణ్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టంట వైరల్ అవుతున్నాయి. 2010లో సినిమా ఒరిజినల్ రిలీజ్ గురించి ఆయన మాట్లాడుతూ.. బాక్సాఫీస్ వద్ద మహేశ్ బాబు అభిమానులే స్వయంగా సినిమాను చంపేశారంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. మహేశ్ బాబు అభిమానులు ప్రత్యేక అంచనాలతో థియేటర్లకు వచ్చారు. అయితే సినిమా చూసిన తర్వాత అంచనాలు అందుకోలేకపోవడంతో నిరాశే మిగిలిందంటూ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో చాలా మంది అభిమానులు వ్యక్తిగతంగా విమర్శించారు. ఆ అభిమానులే బిగ్ స్క్రీన్‌పై మరోసారి సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నారు. బహుశా ఖలేజా బాకీ బడ్డది కేవలం 15 ఏండ్ల తర్వాతే తిరిగి చెల్లించాలని రాసి పెట్టుందేమోనన్నారు సీ కల్యాణ్. గతంలో మిస్సయిన గుర్తింపు రీ రిలీజ్ అయిన తర్వాత అయినా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్.. అతనికి పోలీసుల నోటీసులు..!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప చిత్రం మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్ వంటి స్టార్స్ కీలక పాత్రలలో నటిస్తుండడంతో మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయగా, ఎం.మోహన్ బాబు భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసారు. ఇక ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే రీసెంట్‌గా 'కన్నప్ప' చిత్రానికి సంబంధించి పలు కీలక సన్నివేశాలు ఉన్న హార్డ్ డిస్క్ మాయం అయినట్లు చిత్రబృందం గుర్తించింది.దాంతో చిత్ర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నిర్మాణ సంస్థ 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ఉద్యోగుల పైన కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. తాజాగా ఈ కేసులో కీలకమైన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విజయ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. రెండు రోజులలో దర్యాప్తు అధికారి ఎదుట ఆధారాలతో విచారణకి హాజరు కావాలని పేర్కొన్నారు.మరోవైపు షూటింగ్ జరిగిన ప్రదేశంలో పనిచేసిన సిబ్బందితో పాటు, కీలక వ్యక్తుల నుండి కూడా పూర్తి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే భారీ బడ్జెట్ చిత్రానికి సంబంధించిన ఫుటేజ్ ఎలా ఇలా మిస్సవుతుంది? యూనిట్ భద్రతపై ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోలేదా? అనే ప్రశ్నలు అందరి మదిలో మెదులుతున్నాయి. కాశీ, కాళహస్తి వంటి పవిత్ర క్షేత్రాల్లో షూటింగ్ జరిపిన ఈ సినిమాకు భక్తి, శ్రద్ధతో కూడిన గుణగణాలున్నాయి. అలాంటి ప్రాజెక్ట్‌కు ఈ విఘాతం కలిగినందుకు విష్ణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కన్నప్ప హార్డ్ డిస్క్ మిస్సింగ్ పబ్లిసిటీగా మారినా, చిత్ర యూనిట్‌ని మాత్రం తీవ్రంగా కలిచి వేస్తుంది. జూన్ 27న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

# రామాయణం యాక్షన్ సీన్స్

**• హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ ఎంటర్**




భారతీయ సినీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఇతిహాసిక చిత్రం 'రామాయణం' . ప్రముఖ నటుడు, నిర్మాత రాకింగ్ స్టార్ యశ్ ఈ భారీ ప్రాజెక్టులో రావణుని పాత్రలో కనిపించబోతుండగా, రాముడిగా రణబీర్ సింగ్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన ప్రఖ్యాత స్టంట్ డైరెక్టర్ గై నోరిస్ యాక్షన్ సీన్స్ చిత్రీకరిస్తున్నారు. గై నోరిస్ గతంలో 'మాడ్ మ్యాక్స్: ఫ్యూరీ రోడ్', 'ది సుసైడ్ స్క్వాడ్' వంటి హాలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రాలకు స్టంట్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పుడు ఆయన 'రామాయణం' కోసం ప్రత్యేకంగా భారతదేశానికి వచ్చి యాక్షన్ సన్నివేశాల రూపకల్పనలో నిమగ్నమయ్యారు. ఈ చిత్రం, భారతీయ పౌరాణిక గాథను ప్రపంచస్థాయిలో ఆవిష్కరించేందుకు రూపుదిద్దుకుంటోంది. యశ్ ఈ సినిమాలో నటుడిగా మాత్రమే కాకుండా సహనిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. చిత్రీకరణ మొదలైనప్పటి నుంచే యశ్ సృజనాత్మకంగా పూర్తిగా చొరవ చూపుతూ, ప్రతి అంశంలో భాగస్వామిగా మారారు. తాజాగా మేకర్స్ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించిన చిత్రీకరణ ఫోటోలను విడుదల చేశారు. ఈ చిత్రాన్ని నితేష్ తివారీ డైరెక్ట్ చేస్తుండగా, నమిత్ మల్హోత్రాతో కలిసి యశ్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమా మొదటి భాగం వచ్చే యేడాది దీపావళికి విడుదల కానుంది. రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేస్తారు.

# హోంబలే ఫిలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

**- అధికారికంగా ప్రకటించిన చిత్ర నిర్మాణ సంస్థ**

కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ కలయికపై సినీ వర్గాలతో పాటు- ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. హోంబాలే ఫిలిమ్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. అతడిని గ్రీక్ గాడ్ అని పిలుస్తారు. అతను హృదయాలను పరిపాలించాడు, పరిమితులను బద్దలు కొట్టాడు. నిజంగానే ఆయన ఒక అద్భుతం! హృతిక్ రోషన్‌ను హోంబాలే కుటుంబానికి స్వాగతించడానికి మేము గర్విస్తున్నాము. ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న ఈ కలయిక, ధైర్యం, గొప్పదనం, కీర్తి కథను విప్పబోతోంది. ఇంటెన్సిటీ ఊహలను కలిసే చోట, బిగ్ బ్యాంగ్ ప్రారంభమవుతుందని ఆసక్తికరమైన క్యాప్షన్‌ను పోస్ట్ చేసింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హోంబాలే ఫిలిమ్స్ ఎల్లప్పుడూ ప్రత్యేకమైన కథలకు నిలయమని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమా




అనుభవాన్ని అందించడానికి తాను ఎదురుచూస్తున్నానని తెలిపారు. ప్రస్తుతానికి, ఈ ప్రాజెక్ట్ గురించి పూర్తి వివరాలు వెల్లడి కాలేదు. దర్శకుడు, ఇతర నటీ-నటు-లు, సాంకేతిక నిపుణుల వివరాలను నిర్మాణ సంస్థ ఇంకా ప్రకటించలేదు. అయితే, ఈ చిత్రం పాన్ ఇండియా సినిమాగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# మౌనికతో పెళ్లి తర్వాత నన్ను ఫస్ట్ సపోర్ట్ చేసింది పవన్ అన్ననే: మనోజ్ కామెంట్స్

చాలా రోజుల తర్వాత మంచు మనోజ్ భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అనేక ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంటున్నారు. మంచు మనోజ్ పర్సనల్ లైఫ్ చూస్తే ముందుగా ఆయన ప్రణతిను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత ఆమెకి విడాకులు ఇచ్చి భూమా నాగిరెడ్డి కుమార్తె మౌనికని వివాహం చేసుకున్నారు. వారి వివాహంకి సంబంధించి ముందు నుండే ప్రచారాలు జరిగాయి. ఆ ప్రచారాన్నే నిజం చేశారు మనోజ్ దంపతులు.అయితే మౌనికని వివాహం చేసుకున్న తర్వాత మనోజ్ చెన్నైలో కొన్నాళ్లు నివసించాడు. ఆ విషయం గురించి తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.